క్లుప్తంగా

నేడు గ్రంథాలయ భవనం ప్రారంభం

దత్తిరాజేరు: మండల కేంద్రంలో శాఖా గ్రంథాలయం నూతన భవనాన్ని ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య బుధవారం ఉదయం ప్రారంభించనున్నారని లైబ్రేరియన్ రాజు మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. గ్రంథాలయ శాఖ నిధులు రూ. 25 లక్షలతో భవనాన్ని నిర్మించి, అన్ని సదుపాయాలు అందుబాటులోకి తీసుకువచ్చామని పేర్కొన్నారు.

పేదలకు ఉచిత గ్యాస్ కనెక్షన్‌లు

మెరకముడిదాం: ప్రధానమంత్రి ఉజ్వల పథకంలో భాగంగా మండల కేంద్రంలోని అశ్రితా ఇండేన్‌గ్యాస్ ఏజెన్సీ ఆధ్వర్యం లో పలువురికి ఉచిత గ్యాస్ కనెక్షన్లను చీపురుపల్లి నియోజకవర్గ బీజేపీ కన్వీనర్ మన్నెపూరి శ్రీనివాసరావు మంగళవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర క్షత్రియపరిషత్ సభ్యుడు కె.ఎస్.ఆర్.కె.ప్రసాద్, లెంకభాస్కరరావు వెలుగు ఏపీఎం కెల్ల ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు.

బాలసదన్ వసతి గృహం సందర్శన



హాస్టల్‌లో వంట గదిని పరిశీలిస్తున్న ఎంపీపీ జ్ఞానదీపిక

గజపతినగరం: స్థానిక బాలసదన్ వసతి గృహాన్ని ఎంపీపీ బెల్లాన జ్ఞానదీపిక మంగళవారం సందర్శించారు. హాస్టల్‌లో డార్మెటరీలను, ఇతర సదుపాయాలను పరిశీలించారు. సిబ్బంది పని తీరుపై వసతి గృహ సంక్షేమాధికారి సంధ్యను అడిగి తెలుసుకున్నారు. వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు బెల్లాన త్రినాథరావు, వైస్ ఎంపీపీ కర్రి శ్రీదేవి, ఎస్.పైడిరాజు, కె.నానాజీ ఎంపీపీ వెంట ఉన్నారు.

నిత్యావసర సరుకుల పంపిణీ



దివ్యాంగుడికి నిత్యావసర సరుకులు, దుస్తులు అందజేస్తున్న సిరిసహస్ర

చీపురుపల్లి: పట్టణంలోని అంబేడ్కర్‌కాలనీ, వంగపల్లిపేటలో పలువురు పేదలకు జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు కుమార్తె, చిన్నశ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు సిరిసహస్ర మంగళవారం నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. క్రిస్మస్ సందర్భంగా అంబేడ్కర్ కాలనీకి చెందిన దివ్యాంగుడు లక్కిడాపు రాకేష్‌కు నిత్యావసర సరుకులు, నూతన వస్త్రాలు, అదే కాలనీకి చెందిన జె.రాములమ్మకు చీర అందజేశారు. అలాగే వంగపల్లిపేటలో దీర్ఘకాలిక వ్యాధి తో ఏడేళ్లుగా మంచాన పడి ఉన్న వెంపడాపు గొల్లబాబుకు నిత్యావసర సరుకుల తో పాటు మందులు పంపిణీ చేశారు. వైఎస్సార్ సీపీ జిల్లా కార్యదర్శి వలిరెడ్డి శ్రీనివాస నాయుడు, సువ్వాడ అప్పలనాయుడు, కోరుకొండ దాలయ్య తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు సన్మానం



ఉపాధ్యాయులను సన్మానిస్తున్న గురుకులాల కన్వీనర్ రమామోహిని

దత్తిరాజేరు: కె.కొత్తవలసలోని మహాత్మా జ్యోతిబా పూలే బాలుర గురుకుల పాఠశాల ఫిజిక్స్ ఉపాధ్యాయుడు చిరంజీవి, గణిత ఉపాధ్యాయిని ఉషారాణికి లెక్చరర్లుగా విశాఖపట్నం జిల్లా సింహాచలంలోని గురుకుల కళాశాలకు బదిలీ అయ్యారు. వీరిని పాఠశాల సమీపంలో మంగళవారం నిర్వహించిన వన భోజనాల్లో ఉపాధ్యాయులను ప్రిన్సిపాల్ సీతారాం ఆధ్వర్యంలో గురుకుల పాఠశాలల కన్వీనర్ రమామోహిని సన్మానించారు. ఈసందర్భం గా రమామోహిని మాట్లాడుతూ గతంలో గురుకుల ఉపాధ్యాయులకు పదోన్నతులు రావాలంటే 15 నుంచి 20 ఏళ్ల సమయం పట్టేదని, ప్రస్తుత ప్రభుత్వంలో పదోన్నతులు తొందరగా వస్తున్నాయ ని చెప్పారు. పాఠశాలలు, గురుకులాల్లో వసతులను ప్రభుత్వం మెరుగుపరిచిందని అన్నారు. పాఠశాల పూర్వ ప్రిన్సిపాల్ పెంటయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

27 నుంచి లెప్రసీ సర్వే



రికార్డులు పరిశీలిస్తున్న డీఎంహెచ్‌ఓ భాస్కరరావు

కొత్తవలస: ఈనెల 27వ తేది నుంచి జనవరి-12వ తేదీ వరకు లెప్రసీ(కుష్టివ్యాధి) పై సర్వే నిర్వహించాలని డీఎంహెచ్‌ఓ ఎస్.భాస్కరరావు వైద్య సిబ్బందికి సూచించారు. మండలంలోని వియ్యంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం(పీహెచ్‌సీ)లో మంగళవారం ఆయన తనిఖీలు నిర్వహించారు. ల్యాబ్, మందుల గది, రికార్డులను పరిశీలించారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో వచ్చిన రిఫరల్స్‌ను త్వరితగతిన క్లియర్ చేయాలన్నారు. పీహెచ్‌సీలో ప్రసవాల సంఖ్య పెంచాలని సూచించారు. ఆయన వెంట వైద్యాధికారులు గోపాలకృష్ణ, సింహాద్రినాయుడు,యూడీసీ సురేష్‌కుమార్, సూపర్‌వైజర్స్ జగదాంబ,పద్మావతి,నరసింహారావు ఉన్నారు.

ప్రజారోగ్యానికి పెద్దపీట

- ఆరోగ్యశ్రీ స్మార్ట్ కార్డుల పంపిణీలో జెడ్పీచైర్మన్ శ్రీనివాసరావు, ఎమ్మెల్యే అప్పలనరసయ్య



మెరకముడిదాంలో లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి ఆరోగ్యశ్రీ స్మార్ట్ కార్డులు అందజేస్తున్న జెడ్పీచైర్మన్ శ్రీనివాసరావు

మెరకముడిదాం: ప్రజారోగ్యానికి ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పెద్దపీట వేస్తున్నారని జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు అన్నారు. వైఎస్సార్ ఆరోగ్యశ్రీ కింద చికిత్సల వ్యయపరిమితిని రూ.25 లక్షల కు పెంచిన తర్వాత కొత్త ఫీచర్లతో తయారు చేసిన స్మార్ట్ కార్డులను మండల కేంద్రంలోని డాబా వీధిలో జెడ్పీ చైర్మన్ శ్రీనివాసరావు మంగళవారం ఇంటింటికీ వెళ్లి పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ ద్వారా చికిత్సల వ్యయపరిమితి ఇంతవరకు రూ.5 లక్షలే ఉండేదని, దాన్ని సీఎం జగన్ రూ.25 లక్షలకు పెంచడంతో పాటు చికిత్సల సంఖ్య 3,275కి పెంచారని వివరించా రు. డీసీఎంఎస్ మాజీ చైర్మన్ ఎస్.వి. రమణరాజు, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యద ర్శి తాడ్డి వేణుగోపాలరావు, పార్టీ మండల అధ్యక్షుడు కోట్ల విశ్వేశ్వరరావు, రాష్ట్ర క్షత్రియపరిషత్ సభ్యుడు కె.ఎస్. ఆర్. కె.ప్రసాద్, స్థానిక సర్పంచ్ బోనెల కన్నమ్మ, ఎంపీటీసీ బోనెల గోపి, డీఎం అండ్ హెచ్‌ఓ ఎస్.భాస్కరరావు, స్థానిక పీహెచ్‌సీ వైద్యాధికారి కె.అజిత్‌బాబు పాల్గొన్నారు.

పేదల ఆరోగ్యానికి మరింత భరోసా

గజపతినగరం: పేదల ఆరోగ్యానికి మరింత భరోసా కల్పిస్తూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఆరోగ్యశ్రీ ద్వారా చికిత్సల వ్యయపరిమితిని రూ.25 లక్షలకు పెంచారని గజపతినగరం ఎమ్మెల్యే బొత్స అప్పలనరస య్య అన్నారు. స్థానిక గ్రామ సచివాలయం-1 వద్ద ఆరోగ్యశ్రీ పథకం అర్హులకు కొత్త ఫీచర్లతో కూడిన ఆరోగ్యశ్రీ స్మార్ట్ కార్డులను మంగళవారం పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో 89,780 ఆరోగ్య శ్రీకార్డులు పంపిణీ చేయనున్నట్లు చెప్పారు. ఎంపీపీ బెల్లాన జ్ఞానదీపిక, జెడ్పీటీసీ గార తవుడు, ఏఎంసీ చైర్మన్ వేమలి ముత్యాలనాయుడు, వైస్ ఎంపీపీ కర్రి శ్రీదేవి, సర్పంచ్ నరవ కొండమ్మ, ఎంపీటీసీ కర్రి కళావతి, మరుపల్లి పీహెచ్‌సీ వైద్యుడు సాయికృష్ణారెడ్డి, ఎంపీడీఓ కిశోర్‌కుమార్, తహసీల్దార్ అరుణకుమారి, సీనియర్ నాయకులు మండల సురేష్, బెల్లా న త్రినాథరావు, రేగ సురేష్, వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు ఎస్.పైడిరాజు, గ్రామసచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పేదలకు ఉచితంగా కార్పొరేట్ వైద్యం

గుర్ల: పేదలందరికీ ప్రభుత్వం ఆరోగ్యశ్రీ ద్వారా ఉచితంగా కార్పొరేట్ వైద్యం అందిస్తోందని వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యవర్గ సభ్యుడు పొట్నూరు సన్యాసినాయుడు, గుర్ల పీహెచ్‌సీ వైద్యాధికారి చెన్నయ్ అన్నారు. పాలవలస సచివాలయం వద్ద లబ్ధిదారులకు ఆరోగ్యశ్రీ స్మార్ట్ కార్డులను మంగళవారం పంపిణీ చేశారు. సర్పంచ్ పొట్నూరు కనకమ్మ, మాజీ ఎంపీటీసీ బూర్లె శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఆరోగ్యశ్రీలో విప్లవాత్మక మార్పులు

బొండపల్లి: ఆరోగ్యశ్రీ పథకంలో ప్రభుత్వం విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చిందని ఎంపీపీ చల్లా చలంనాయుడు అన్నారు. స్థానిక గ్రామ సచివాలయంలో లబ్ధిదారులకు ఆరోగ్యశ్రీ స్మార్ట్ కార్డులను మంగళవారం పంపిణీ చేశారు. ఎంపీడీఓ వై.వి.రాజేంద్రప్రసా ద్, వైస్ ఎంపీపీ గొండేల ఈశ్వరరావు,ఆర్ఐ కరుణకుమార్, బొండపల్లి పీహెచ్‌సీ వైద్యాధికారి ఎల్.సత్యనారాయణ, ఎంపీటీసీ బి.శ్రీను, ఉపసర్పంచ్ కె.వెంకటరమణ పాల్గొన్నారు.

పేదలకు అపరసంజీవిని

జామి: ఆరోగ్యశ్రీ పథకం పేదలకు అపరసంజీవిని లాంటిదని జెడ్పీటీసీ గొర్లె సరయు,ఎంపీపీ సబ్బవరపు అరుణ అన్నారు. జామి సచివాలయం-2లో ఆసచివాలయ పరిధిలోని ఆరోగ్యశ్రీ పథకం లబ్ధిదారులకు మంగళవారం స్మార్ట్ కార్డులు పంపిణీ చేశారు. ఎంపీడీఓ ఎం.సతీష్, జామి పీహెచ్‌సీ వైద్యాధికారి ఆర్.సామ్రాజ్యలక్ష్మి, ఎంపీటీసీ సూరిదేముడు తదితరులు పాల్గొన్నారు.



గజపతినగరంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అప్పలనరసయ్య



జామిలో లబ్ధిదారులకు ఆరోగ్యశ్రీ కార్డులను అందజేస్తున్న ఎంపీపీ అరుణ,జెడ్పీటీసీ సరయు

పేదలకు వరం

వేపాడ: ఆరోగ్యశ్రీ పథకం పేదలకు వరమని జెడ్పీటీసీ ఎస్.అప్పారావు అన్నారు. స్థానిక పీహెచ్‌సీలో వైద్యాధికారి ధరణి నేతృత్వంలో లబ్ధిదారులకు ఆరోగ్యశ్రీ స్మార్ట్ కార్డులను జెడ్పీటీసీ, ఎంపీడీఓ కూర్మనాథ పట్నాయక్ మంగళవారం పంపిణీ చేశారు.అనంతరం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ కిలపర్తి అప్పారావు నేతృత్వంలో 'సేవ్ గర్ల్ చైల్డ్' కార్యక్రమంపై బాలికలకు అవగాహన కల్పించారు.

మనసున్న ముఖ్యమంత్రి

చీపురుపల్లి: పేదలకు ఉచితంగా ఆరోగ్య శ్రీ ద్వారా అందించే చికిత్సల వ్యయ పరిమితిని రూ.25 లక్షలకు పెంచి మనసున్న ముఖ్యమంత్రి అని జగన్ మోహన్‌రెడ్డి అనిపించుకున్నారని ఎంపీపీ ఇప్పిలి వెంకటనరసమ్మ అన్నారు. చీపురుపల్లి మేజర్ పంచాయతీలో సచివాలయం-1 వద్ద ఆరోగ్య శ్రీ లబ్ధిదారులకు స్మార్ట్ కార్డులను మంగళవారం పంపిణీ చేశారు. వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి వలిరెడ్డి శ్రీనివాసనాయుడు తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేట్ వైద్యం మరింత చేరువ

దత్తిరాజేరు: ఆరోగ్య శ్రీ ద్వారా చికిత్సల వ్యయపరిమితిని పెంచడం ద్వారా పేదలకు కార్పొరేట్ వైద్యసేవలను సీఎం జగన్ మరింత చేరువ చేశారని ఎంపీపీ గేదెల సింహాద్రి అప్పలనాయుడు, జెడ్పీటీసీ రౌతు రాజేశ్వరి అన్నారు. మంగళవారం సాయంత్రం దత్తిరాజేరు సచివాలయంలో లబ్ధిదారులకు ఆరోగ్యశ్రీ స్మార్ట్ కార్డులను వైద్యాధికారి సతీష్‌కుమార్‌తో కలిసి మంగళవారం పంపిణీ చేశారు. వైఎస్సార్‌సీపీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు మంత్రి అప్పలనాయుడు, జేసీఎస్ కన్వీనర్ ఫణీంద్రుడు పాల్గొన్నారు.



బొండపల్లిలో ఆరోగ్యశ్రీ కార్డులను పంపిణీ చేస్తున్న ఎంపీపీ చలంనాయుడు



వేపాడలో కార్డులు అందజేస్తున్న జెడ్పీటీసీ అప్పారావు, అధికారులు

ఉచితంగా ఖరీదైన వైద్యం

కొత్తవలస/లక్కవరపుకోట: ప్రజలకు ఖరీదైన వైద్యసేవలను సైతం ప్రభుత్వం ఆరోగ్య శ్రీ ద్వారా ఉచితంగా అందిస్తోందని కొత్తవలస,లక్కవరపుకోట మండలాల ఎంపీపీలు నీలంశెట్టి గోపమ్మ,గేదెల శ్రీనివాసరావు అన్నారు. కొత్తవలస మండలంలోని రాజుపాత్రునిపాలెం గ్రామం, ఎల్.కోట మండల కేంద్రంలో సచివాలయంలో లబ్ధిదారులకు ఆరోగ్యశ్రీ స్మార్ట్ కార్డులను మంగళవారం పంపిణీ చేశారు. కొత్తవలస, ఎల్.కోట పీహెచ్‌సీల వైద్యులు సీతల్‌వర్మ,మురళీకృష్ణ, కొత్తవలస మేజర్ పంచాయతీ సర్పంచ్ రామస్వామిపాల్గొన్నారు.



చీపురుపల్లిలో స్మార్ట్ కార్డులు పంపిణీ చేస్తున్న ఎంపీపీ వెంకటనర్సమ్మ



దత్తిరాజేరులో స్మార్ట్ కార్డులు పంపిణీ చేస్తున్న ఎంపీపీ సింహాద్రిఅప్పలనాయుడు



కొత్తవలస మండలంలోని రాజపాత్రునిపాలెంలో స్మార్ట్ కార్డులు అందజేస్తున్న ఎంపీపీ గోపమ్మ



లక్కవరపుకోటలో ఆరోగ్యశ్రీ కార్డులను అందజేస్తున్న ఎంపీపీ శ్రీనివాసరావు



గుర్ల మండలం పాలవలసలో ఆరోగ్యశ్రీ పథకం సేవలకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరిస్తున్న నాయకులు, అధికారులు

సబ్‌స్టేషన్ నిర్మాణానికి శంకుస్థాపన



సబ్‌స్టేషన్ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ప్రజాప్రతినిధులు

చీపురుపల్లిరూరల్(గరివిడి): గరివిడి మండలంలోని వెదుళ్లవలస గ్రామంలో విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణానికి ఎంపీపీ మీసాల విజయలక్ష్మి, జెడ్పీటీసీ వాకాడ శ్రీనివాసరావు, ఏఎంసీ మాజీ చైర్మన్ మీసాల విశ్వేశ్వరరావు మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఇక్కడ విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణానికి రాష్ట్ర విద్యాశాఖామంత్రి బొత్స సత్యనారాయణ రూ.3.88 కోట్లు మంజూరు చేయించారని తెలిపారు. ఎన్నో ఏళ్లుగా గరివిడి మండలంలోని పలు గ్రామాలకు లోఓల్టేజ్ సమస్య ఉందని, సబ్‌స్టేషన్ ఏర్పాటుతో ఆ సమస్య పరిష్కారం కానుందని చెప్పారు. స్థానిక సర్పంచ్ గుడివాడ తమ్మినాయుడు, వైస్ ఎంపీపీలు గుడివాడ శ్రీరాములనాయుడు, జి.వెంకటఅప్పలరాజు, కోనూరు పీఏసీఎస్ అధ్యక్షుడు ఎలకల అప్పలనాయుడు, అధికారులు పలుగ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

రేపటి నుంచి గీతా జయంతి ఉత్సవాలు

చీపురుపల్లి: గరివిడి మండలంలోని బ్రహ్మ విద్యకుటీరంలో ఈనెల 21 నుంచి 23 వరకు గీతా జయంతి ఉత్సవాలు నిర్వహించనున్నట్లు బ్రహ్మ విద్యకుటీరం మోక్షన్విషి వాకాడ జయలక్ష్మి మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. మూడు రోజుల పాటు నిర్వహించే ఉత్సవాలకు రిషికేష్, కేదార్నాథ్, శ్రీకాళహస్తి, పుణ్యగిరి తదితర ప్రాంతాల నుంచి స్వామీజీలు హాజరవుతారని పేర్కొన్నారు. 23న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహిస్తామని, భక్తులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

స్టడీ మెటీరియల్ పంపిణీ



కుమరాంలో ఉపాధ్యాయులకు స్టడీ మెటీరియల్ అందజేస్తున్న డిప్యూటీ డీఈఓ వాసుదేవరావు,డెమోక్రటిక్ పీఆర్టీయూ నేతలు

జామి: పదోతరగతి విద్యార్థుల కోసం డెమోక్రటిక్ పీఆర్టీయూ సేవాదల్ స్టడీమెటీరియల్ రూపొందించింది. ఆ మెటీరియల్‌ను మండలంలోని కుమరాం ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులకు డెమోక్రటిక్ పీఆర్టీయూ రాష్ట్ర అధ్యక్షుడు డి.శ్రీను ఆధ్వర్యంలో డిప్యూటీ డీఈఓ కంది వాసుదేవరావు మంగళవారం అందజేశారు. డిప్యూటీ డీఈఓ మా ట్లాడుతూ డెమోక్రటిక్ పీఆర్టీయూ సంఘం ఉపాధ్యాయుల సమస్య లపై పోరాడడమే కాకుండా విద్యాప్రగతికి చేస్తున్న కృషి అభినందనీయమని అన్నారు. అనంతరం మండలంలోని బెస్ట్ ఎన్‌రోల్‌మెంట్ సాధించిన పాఠశాలల ఉపాధ్యాయులను సత్కరించారు. డెమోక్రటిక్ పీఆర్టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కె.వి.రమణ,జిల్లా అధ్యక్షుడు పువ్వల శ్రీనివాసరావు, ఆ సంఘం జిల్లా నేతలు బలరాం,రాజేష్ పాల్గొన్నారు.

పెద్దబంటుపల్లిలో..

గుర్ల: డెమోక్రటిక్ పీఆర్టీయూ సేవాదల్ రూపొందించిన స్టడీమెటీరియల్‌ను మండలంలోని పెద్దబంటుపల్లి హైస్కూల్లో పదోతరగతి విద్యార్థులకు ఎంఈఓ-2 శ్రీనివాసరావు మంగళవారం పంపిణీ చేశారు.హెచ్‌ఎం శ్రీనివాసరావు, డెమోక్రటిక్ పీఆర్టీయూ మండల సభ్యుడు పల్లి రాంబాబు పాల్గొన్నారు.

జనవరి 5న తుది ఓటర్ల జాబితా విడుదల



రాజకీయ పార్టీల సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీఓ శాంతి

చీపురుపల్లి: ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు 2024 జనవరి 5న ఓటర్ల తుది జాబితాను విడుదల చేయనున్నట్లు ఆర్డీఓ బి.శాంతి చెప్పారు. స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో రాజకీయ పార్టీల నాయకులతో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు 2023 అక్టోబర్ 25 నుంచి డిసెంబర్ 9 వరకు ఓటర్ల జాబితాకు సంబంధించి కొత్త ఓటర్ల నమోదు, ఓటు బదిలీ, పేర్ల మార్పు, పోలింగ్ బూత్‌ల మార్పు తదితర అంశాలకు సంబంధించి దరఖాస్తులు స్వీకరించామన్నారు. జనవరి 5న సమర్థవంతంగా తుది ఓటర్ల జాబితా వెలువరించనున్నట్లు చెప్పారు. చీపురుపల్లి, గరివిడి మండలాల తహసీల్దార్‌లు ఎం.సురేష్, టి.గోవింద్ పాల్గొన్నారు.

సీఎం పుట్టినరోజున సేవా కార్యక్రమాలు



మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

చీపురుపల్లి: ఈనెల 21న ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలను చీపురుపల్లి వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించను న్నా మని, అలాగే పలు సేవాకార్యక్రమాలు చేపట్టనున్నామని వైఎస్సార్‌సీపీ మండలఅధ్యక్షుడు ఇప్పిలి అనంతం, జిల్లా కార్యదర్శి వలిరెడ్డి శ్రీనివాసనాయుడు చెప్పా రు. మంగళవారం వారు విలేకరులతో మాట్లాడుతూ 21న కనకమహాలక్ష్మి అమ్మవారి ఆలయంలో పూజలు నిర్వహించి, అనంతరం చీపురుపల్లి వైఎస్సార్ సీపీ కార్యాలయంలో కేక్ కటింగ్ చేస్తామని తెలిపారు. బాపూజీ వృద్ధాశ్రమం, ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేస్తామన్నారు. పేరిపి గ్రామంలో కోటి రూపాయలతో నిర్మించిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భవనాలను సీఎం పుట్టినరోజును పురస్కరించుకుని జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, ఎం పీ బెల్లాన చంద్రశేఖర్ ప్రారంభిస్తారని తెలిపారు. జి.ములగాంలో గ్రామ సచివాలయం, రైతుభరోసా కేంద్రాలను ప్రారంభిస్తారన్నారు. మండలంలోని సర్పంచ్ లు, ఎంపీటీసీలు, నాయకులు, అభిమానులు హాజరవ్వాలని కోరారు. నాయకులు కరిమజ్జి శ్రీనివాసరావు, పతివాడ రాజారావు, బెల్లాన త్రినాథరావు, రేవల్ల సత్తిబాబు, కోరుకొండ దాలయ్య పాల్గొన్నారు.

ప్రభుత్వ సేవలు చేరువ

- ప్రభుత్వ భవనాల ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే కడుబండి



గనివాడ సచివాలయ భవనం ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే శ్రీనివాసరావు

లక్కవరపుకోట: ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి నెలకొల్పిన గ్రామ సచివాలయ వ్యవస్థ, హెల్త్ వెల్‌నెస్ సెంటర్ల ద్వారా ప్రజలకు ప్రభుత్వ, వైద్యసేవలు చేరువయ్యాయని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు అన్నారు.మండలంలోని మల్లివీడు, గనివాడు గ్రామాల్లో సుమారు రూ.1.10 కోట్లతో నిర్మించిన గ్రామ సచివాలయం, రైతు భరోసా, వెల్‌నెస్ కేంద్రాల భవనాలను మంగళవారం అయన ప్రారంభించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ గత ప్రభుత్వాల్లో మండల కేంద్రాల్లో రూ. 50 లక్షలతో ఓ ప్రభుత్వ భవనం నిర్మించడమే గొప్ప విషయమని, నేడు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ప్రతీ గ్రామానికి సుమారు కోటి రూపాయలతో భవనాలను నిర్మించి, ప్రభుత్వ సేవలన్నీ అక్కడే అందిస్తోందని చెప్పారు. ప్రజలు పథకాలు, ప్రభుత్వ సేవలు పొందేందుకు ఎవరికీ రూపాయి లంచం ఇవ్వాల్సిన పనిలేదని, ఎవరీ సిఫార్సులు అవసరం లేదన్నారు. అర్హతే ప్రామాణికంగా పథకాలు అంది స్తున్నామని చెప్పారు. ఎన్నికలు సమీపిస్తుండడంతో టీడీపీ నాయకులు గ్రామాల్లోకి వచ్చి బూటకపు మాటలు చెబుతారని, వారి ని నమ్మవద్దని ప్రజలకు సూచించారు. ఎంపీపీ గేదెల శ్రీనివాసరావు, జెడ్పీటీసీ తూర్పాటి వరలక్ష్మి, వైస్ ఎంపీపీ ఆవాల శ్యామ ల, మండల పార్టీ నాయకులు గుమ్మడి సత్యనారాయణ, జేసీఎస్ ఇన్‌చార్జి యడ్ల కిశోర్, సర్పంచ్‌లు ఆదిరెడ్డి అర్జున్, శివకుమార్, నాయకులు,అధికారులు పాల్గొన్నారు.

ఇసుక తవ్వకాలపై విచారణ

శృంగవరపుకోట: గోస్తనీ పరివాహక ప్రాంతంలో ఇసుక అక్రమ తవ్వకాల వల్ల భూగర్భ జలాలు ఇంకిపోయి, తాగునీటి సమస్య తలెత్తుతోందని, దీనిపై చర్యలు తీసుకోవాలంటూ నెక్కల రామసత్యం ఎస్.కోట మున్సిఫ్ మేజిస్ట్రేట్ కోర్టులో వ్యాజ్యం దాఖలు చేశారు. దీనిపై విచారణ నివేదిక అందజేయాలంటూ జూనియర్ సివిల్‌జడ్జి ఎస్.వాణి అడ్వకేట్ కమిషనర్‌ను నియమించారు. ఈ మేరకు ఇరువర్గాల న్యాయవాదులు, మండల సర్వేయర్ తదితరులు గోస్తనీనదీ పరివాహక ప్రాంతాన్ని పరిశీలించారు. గోస్తనీ నదిలో ఇసుక అక్రమ తవ్వకాలు, బ్రిడ్జి పరిస్థితి, ఇన్‌ఫిల్టర్ బావుల వద్ద చేసిన గోతులు పరిశీలించారు. వాస్తవ పరిస్థితులపై నివేదికను న్యాయమూర్తికి అందజేస్తామని ప్రభుత్వ న్యాయవాది అల్లు సత్యాజీ తెలిపారు.

9,725 పశుఆరోగ్య సురక్ష కార్డులు అందజేశాం

- పశుసంవర్ధకశాఖ ఉప సంచాలకులు వై.వి.రమణ



కొత్తవలస ఏరియా ఆస్పత్రిలో రికార్డులు పరిశీలిస్తున్న ఉపసంచాలకులు వై.వి.రమణ

కొత్తవలస: విజయగనరం డివిజన్ పరిధిలో క్యూఆర్ కోడ్‌తో రూపొందించిన 9,725 పశు ఆరోగ్యసురక్ష కార్డులను పాడి రైతులకు అందజేశామని పశు వర్ధకశాఖ ఉప సంచాలకులు వై.వి.రమణ తెలిపారు. మండలంలోని కొత్తవలస-3, కంటకాపల్లి, బలి ఘట్టాం రైతు భరోసా కేంద్రాలతో పాటు కొత్త వలస ప్రాంతీయ పశు వైద్యశాలను మంగళవారం ఆయన సందర్శించారు. రికార్డు లు పరిశీలించిన అనంతరం విలేకరులతో మాట్లాడుతూ ఒకటి నుంచి ఆరు వరకు గేదెలు లేదా ఆవులు ఉన్న పాడి రైతులకు అలాగే 20 గొర్రెలు, మేకలు ఉన్న వారికి పశుఆరోగ్య సురక్ష కార్డులు అందజేశామని చెప్పారు. ఈ కార్డులో క్యూఆర్ కోడ్‌ను స్కానింగ్ చేస్తే పశువులకు అందించిన వైద్యం, పోషణ, భీమా తదితర వివరాలు తెలుస్తాయన్నారు. అలాగే రైతులకు పశుగ్రాస విత్తనాలను 75 శాతం రాయితీపై అందజేస్తున్నట్లు తెలిపారు. డివిజన్ పరిధిలో 5,219 జీవాలకు పీపీఆర్ టీకాలు, 7,404 లేగదూడలకు బ్రూసెల్లోసిస్ టీకాలు వేశామన్నారు. ఆడ పెయ్యిలు పుట్టే ఇంజెక్షన్‌లు 2,700 డోస్‌లు వేయగా 90 శాతం ఫలితాలు వచ్చాయని తెలిపారు. పశు సంచార వాహనంలో వైద్య సిబ్బంది రోజుకు కనీసం ఏడు పశువులకు సేవలందించాలని నిర్దేశించామన్నారు. డివిజన్ పరిధిలోని 9 ప్రాంతీయ పశువైద్య కేంద్రాలు,రైతు భరోసా కేంద్రాలు సేవల్లో ఏ-గ్రేడ్‌లో ఉన్నాయని వివరించారు. కొత్తవలస ఏడీఏ జి.గంగాధర్ ఆయన వెంట ఉన్నారు.

సంక్షేమ ప్రదాత సీఎం జగన్

దేశంలో ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా పేదల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న సీఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డిని ప్రజలంతా ఆశీర్వదించాలని ఎస్.కోట ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు, ఇతర ప్రజాప్రతిని ధులు, నాయకులు ప్రజలను కోరారు. ఎల్.కోట మండలంలోని గనివాడ, కొత్తవలస సచివాల యం-2 పరిధిలో మంగళవారం నిర్వహించిన 'ఆంధ్రాకు జగనే ఎందుకు కావాలి' కార్యక్రమంలో ఎమ్మెల్యే శ్రీనివాసరావు, నాయకులతో కలిసి పథకాల బోర్డులను ఆవిష్కరించడంతో పాటు వైఎస్సార్‌సీపీ జెండాలను ఎగురవేశారు. అలాగే గంట్యాడ మండలం మధుపాడ గ్రామంలో ఎంపీపీ పీరుబండి హైమావతి, గుర్ల మండలంలోని దమరసింగిలో నాయకులు కె.వి.సూర్యనారాయణరాజు, పొట్నూరు సన్యాసినాయుడు, బెల్లాన బంగారునాయుడు పథకాల బోర్డులను, పార్టీ జెండాలను ఆవిష్కరించారు. సర్పంచ్‌లు,ఎంపీటీసీలు,నాయకులు పాల్గొన్నారు. -లక్కవరపుకోట/కొత్తవలస/గుర్ల/గంట్యాడ



గంట్యాడ: మధుపాడలో వైఎస్సార్‌సీపీ జెండాను ఎగురవేస్తున్న ఎంపీపీ హైమావతి, పార్టీ నాయకులు



లక్కవరపుకోట: గనివాడలో వైఎస్సార్‌సీపీ జెండాను ఎగురవేస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాసరావు,నాయకులు



గుర్ల: దమరసింగిలో పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న నాయకులు సూర్యనారాయణరాజు, సన్యాసినాయుడు



కొత్తవలస: కొత్తవలస సచివాలయం-2 వద్ద పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాసరావు